# జానపదాలు

మూడు చినుకులైన ముత్యంపు చినుకులు
మూడునాళ్ళ వాన ముఱికి వాన

నిరుల పంచుకొనగ సిగపట్లు గోత్రాలు
లేమి పంపకాన లేదు చిక్కు

కాకి వాలినంత కసరికొట్టెడి లోకి
కాకివోలె బ్రతుకు గడిపి చనును

నలువ గూర్చునంద్రు నరనారులకు జంట
కాళ్ళు వాయ తిరుగు కన్యా తండ్రి

నిదురకన్నను సుఖము నీడకన్నను రక్ష
ప్రేమకన్నను తీపి పృథివి లేవు

వాన లేక కఱవు వరదతోడ కఱవు
కలిగి కఱవుకేది కారణమ్ము!

పేరు గొప్ప కేమి పృథివి దాటునుగాక
వేరి చూడ తెలియు చేత గొప్ప

ఆత్మ వంచకులకు అనుభవమ్మెమౌనో
తప్పు లొప్పు లగును గొప్పలౌను

పుట్టినింటి గొప్ప బుద్ధిని పట్టెనా
మెట్టినింటి బ్రతుకు పట్టి రోత

గాలి విసురుకన్న కడు తీవ్రమై యుండు
మనసు లేని మగువ మాట విసురు

చేతలందు గొప్ప చెప్పక పేరొందు
చెప్పుకొనెడి గొప్ప ఒప్పదెందు.

—కస్తూరి.



# విప్లవవాదీ - ప్రేమోన్మాదీ

కె. రామలక్ష్మి

చిట్ట చివరకు ఒంటె నడుం విరచినవి రెండు గడ్డి పోచలని తేలింది. అదే - పార్వతిని ఒంటె అనడానికి ఒప్పుకుంటేనే సుమండీ, ఇటువంటి పరిస్థితిలో ప్రాణాధికుడైన భర్త కృష్ణమూర్తి అలా అని పిలిచినా పలికేదే పార్వతి!

చక్కని చిన్న యింట్లో చిన్న వంటగది మధ్యలో అగ్నిగోళంలా కోపంతో మండిపడి పోతూ నిలచింది పార్వతి. అప్పుడే వర్షంలో తడుసుకుంటూ బయటనుంచివచ్చిందేమో - ముంగురులన్నీ ముఖాని కంటుకుపోయాయి. చీర తడిసి ముద్ద అయింది.

కాలుతీసి కాలు పెట్ట వీలులేనంతగా అతుక్కుపోయింది వంటికి. పక్కగది మధ్యలో వెచ్చదనం పడుతూ పాంటు జేబులో ఒక చెయ్యి. రెండో చేత్తో రెండు పుస్తకాలూ పట్టుకుని 'ఔరా, ఎంతటి అల్పత్వం!' అన్నట్లు వున్నాయి చూపులూ, నోటి తీరూను. ఆ చేతిలో ఉన్న రెండు పుస్తకాలూ పార్వతి కష్టపడి బజారుకు వెళ్ళినప్పుడు కొని తెచ్చింది. వెళ్ళక, వెళ్ళక వెళ్ళినప్పుడే వర్షం ముంచుకు వచ్చింది. అప్పుడే కొన్న ఆ పుస్తకాలు తడవకుండా చూసేసరికి తాతలు దిగి వచ్చారు. ఇంకా బట్టలైనా మార్చుకోలేదు. అంతట్లోకే కొంపలంటుకొన్నట్టు ఆ పుస్తకాలూ, ఆ పోజూ. ఏం మగవాళ్ళు!

"అయితే ఏమిటీ? నే చదువుదామని నే కొనుక్కున్న పుస్తకాలు నీకు నచ్చలేదూ?" అంత తడిలోనూ వేడిగా విసరింది మాటలు. "వెర్రిగా గువ్వ పిట్టలా కూర్చున్నావు చాలక. అట్టమీద బొమ్మలు చూసి కొన్నాననుకున్నావా? నువు చదవడానికి కాదుగా నే కొన్నది?" చీర కుచ్చెళ్ళు పిండుకుంటూ అరవాలన్న కుతూహలాన్ని కాస్తా గట్టిగా అణిచి పెట్టుకుంది. 'ఛ ఛ! ఏం మగవాళ్ళు! ఏం సభ్యత! నే నేం చదివితే తన కెందుకు? ఏం ఏడిస్తే తన కెందుకు?' స్వగతం పలుక్కుంది.

"అదికాదు పార్వతీ.... నే చెప్పబోయినదీ."

"ఓస్, నువ్వేం చెప్పక్కరలేదు" తుఫానులా ఆ గదిలోంచి తప్పించుకు పోదామని అడుగు వెయ్యబోయింది. తడి చీర నడవనియ్యలేదు. "నిన్నటికి నిన్నసూ అంతే. వెధవది, మూడు నయాపైసల స్టాంపులకోసం నానాగొడవ చేశావు. పెద్ద దొంగతనం చేసినట్టు ఆరాలు తీశావు. నే రాసిన ఉత్తరాలకి అంటించడానికి నీదగ్గర కొట్టేశానన్నావు."

"నువ్వెప్పుడూ అంటావుగా, స్టాంపు లెప్పుడు తీసినా జ్ఞాపకంచెయ్యి. తిరిగి కొని పడేస్తాను. అవసరానికి వుండవు. అందుకేగా నే జ్ఞాపకం చెయ్యబోయాను" చేతిలో పుస్తకాలు యిటూ అటూ తిప్పుతూ సగం స్వగతంగా అన్నాడు కృష్ణమూర్తి.

వెధవది-గతుకుగప్పు అన్న సంగతి మరిచి కాళ్ళకి జోళ్ళు లేవన్నది మరిచి కాలు నేలకి కొట్టింది కోపం ప్రదర్శించాలని పార్వతి. అబ్బ! అనక తప్పలేదు. గోరుచుట్టుమీద రోకటి పోటు! ఈ దెబ్బ వస్తున్న కోపాన్ని రెచ్చకొట్టింది. "అదిగో అదే వద్దన్నాను. 'ఎప్పుడూ అంటావు! ఎప్పుడూ అంటావు.' అంటూ వూ యిద్రై పోతావు ఎప్పుడూ ఎప్పుడూ 'ఎప్పుడూ' అదీని తోటే నాకు పిచ్చెత్తి పోతూంది. మొగుడూ పెళ్ళాలిలా అస్తమానూ ఎప్పుడూ అనుకోకుండా వుంటే తక్కువ విడాకులంటాయట" వ్యంగ్యం ధ్వనించింది. షాక్ కొట్టినట్టు రెండడుగులు ముందరికి వచ్చాడు కృష్ణమూర్తి. అది గమనించనట్టే నిలబడింది పార్వతి.

"అవును—మనకి పెళ్ళయి ఎనిమిదేళ్ళయింది. అయినా నే చేసిన ప్రతిపనీ నువ్వు విమర్శించడం, దెప్పడం మానలేదు. ఎప్పుడూ నన్నర్థం చేసుకోలేవు" "ఎప్పుడూ నా?" సన్నగా నవ్వబోయాడు కృష్ణమూర్తి.

"ఏదో నవ్వేసి నవ్వించేసి యిదంతా హాస్యానికి అనేయకు కృష్ణా.... దేన్ని పట్టించుకోకుండా వూరుకుంటున్నాను యింతకాలం. కాని యిక లాభంలేదు. నేనూ పేరీజు వేసుకోవాలి." గోడనున్న అద్దంలో తన ముఖం చూసుకుంది పార్వతి. వర్షంలో తడవటంవల్ల కోపంచేత బుగ్గలు కందాయి. కళ్ళు మెరుస్తున్నాయి. జుట్టు తడిసి అంటుకుపోయింది నుదుటిమీద. గడ్డం పైకెత్తి పెదవులు బిగించింది పార్వతి.

"వెళ్ళు చిన్న పిల్లల నిలా, కీలుబొమ్మల్లా ఆడించు, బోకరా కొట్టించు, నమ్మించు. నన్ను కాదు - దయచేసి హాల్లోకి వెళ్ళిపో" అంటూ బాత్‌రూమ్‌లోకి దారి తీసింది. తడిసిన చీరతో కష్టపడి నడుస్తూంటే వెనకనుంచి చూడ్డాని కెంతో అందంగా కన్పించింది కృష్ణమూర్తి కళ్ళకి. మామూలు మూడ్సులో వుంటే అమాంతం వెళ్ళి కౌగలించుకునేవాడు. వినుకోకుండా, తోసేయకుండా తనూ కౌగలించుకుని అతని తలని గుండెలకు అదుముకొనేదే పార్వతి! కాని కాలం కలిసిరాలేదు. అందుకు చింతిస్తూ హాల్లోకి వెళ్ళిపోయాడు కృష్ణమూర్తి.

వర్నాడు పనిలోంచి యింటికి చాలా హుషారుగా వచ్చాడు కృష్ణమూర్తి. ఇంటి కొచ్చి పడ్డం ఎంత సంతోషకరమైన సంగతో పార్వతికి తెలియాలని అతని కుతూహలం. ఈ యిల్లూ వాకిలీ — పెళ్ళాం పిల్లలూ, ఎంత గర్వింపతగ్గ సంపాదన! అని ఛాతీవిరుచుకున్నాడు. జేబులోంచి మల్లెపువ్వుల పొట్లాం అతిజాగ్రత్తగా తీసి చేత్తో పట్టుకున్నాడు. అదో అమూల్యమైన వస్తువుగా అతిభద్రంగా పట్టుకుని వంటింటి గుమ్మంలోకి వెళ్ళాడు. అప్పుడే చీరచెంగుతో చేతులు తుడుచుకుంటూ యిటు తిరిగింది పార్వతి.

"ఇదిగో శాంతి చిహ్నం. పుస్తకాం పట్ల మోటుగా ప్రవర్తించాను. ఏం అనుకోకు పార్వతీ" అంటూ చేయి జాచాడు. ఇక లాభంలేదు. అన్నట్టు నవ్వుతూ 'చాలా థాంక్స్'. యివికొని తెచ్చి పెట్టావు మరిచిపోకుండా...." యింకా ఏదో అనబోయింది. మధ్యలోనే "అలా అంటావేమిటి. నీ కివి రోజూ యివ్వాలి. ప్రతి రోజూ నీ కిక మీదట పువ్వులు తెస్తాను. వద్దనవుకదూ" అంటూ ముందుకువంగి కళ్ళు మూసుకున్నాడు కృష్ణమూర్తి. స్పర్థలన్నీ మరిచి ఓ ముద్దు పెట్టకపోతుందా అని. బహు సేప్పైగా, ముందుకు వచ్చిన ముఖాన్ని తప్పించుకుంటూ పక్కకి వెళ్ళి పువ్వుల పొట్లాన్ని పోపుల డబ్బా మీద పెట్టింది పార్వతి. జాపిన చేతుల్లోకి ఎవరూ చిక్కక పోగా బోర్లపడ్డంత అవమానం అనిపించింది కృష్ణమూర్తికి.

"ఏం పార్వతీ! ఏమైంది - ఏం అలా వున్నావ్?" అన్నాడు తేరుకుంటూ.

"ఏం లేదే" ఎంతో తేలికగా అనేసింది. "ఏదైనా వుండాలనుకున్నావా?" అంటూ పొయ్యిమీద గిన్నెను దింపి యింకో గిన్నెను ఎక్కించే పనిలో నిమగ్నమై పోయి యిటు చూడనే లేదు. స్టౌ వెలుగు గమ్మత్తుగా ఆమె బుగ్గలమీదా, జుట్టు మీదా పడుతోంది. ఆ చీకటి వెలుగులలో పార్వతి చాలా అందంగా

● అసలు ప్రేమంటే ఏమిటో ఎరక్కుండా వుండడంకంటే భార్యనైనా సరే ప్రేమించడం మంచిది.

కన్పించింది కృష్ణమూర్తి కళ్ళకి. కాని ఏం లాభం ! అనుకుని నిట్టూర్చాడు. "అంతా రడీ అంటే పెందరాడే భోజనాలు చేసేద్దాం. కొంచెం కాగితాలున్నాయి చూసుకోవాలి"

"ఓ దానికే వుంది. తినేస్తే సరి." అనేసి వూరుకుంది పార్వతి. ఈ రోజు అన్ని రోజుల్లాగా కాదు. ఏదో వుంది అనుకుని మాట్లాడక వూరుకున్నాడు. 'ఈ ఆడవారి మనస్సులలో జరిగే విషయాల నెలాగ గుర్తించడమో ప్రయత్నించాలి. అస లవి ఎలా పని చేస్తాయా ? ఆ బుర్రలో ఏం పెడ తాడో కదా భగవంతుడు' అనుకున్నాడు "పాపం. ఆ తప్పు ఆ బుర్రదే ! తెగ పని చేసేసి అలసిపోయింది వెర్రిపిల్ల :" అను కుని జాలి పడ్డాడు. అంత నిశ్శబ్దంలో భోజ నా లెప్పుడూ జరగలేదు. వాతావరణం గంభీ రంగా వుంది. ఎందు కొచ్చిన గొడవ ? ఇదెలాగో తేలక పోతుందా - అని వెళ్ళి హాల్లో కూర్చున్నాడు.

పార్వతి పని ముగించుకుని హాల్లోకి వచ్చింది. ఓ పత్రిక పట్టుకుని కూర్చుంది. నిశ్చింతగా కాగితాలు చూసుకుందామను కున్న కృష్ణమూర్తికి పనే సాగడంలేదు. కాగితాలు పక్కకినెట్టి పార్వతి కుర్చీదగ్గిర కూర్చున్నాడు. ఎలా ప్రారంభించాలో తెలి యడం లేదు. కాని ఈ స్తబ్ధత మటుకు భరిం చలేడు. "మల్లెపూలు తెచ్చి మళ్ళి అంతా మామూలు అవాలని నా మనస్సు చెప్పాను కదూ పార్వతీ ? ఎందు కింత కోపం ? నీ పుస్తకాలను విమర్శించాను. నిజంగా సారీ చెప్పాను కదా ! ఆ స్టాంపుల సంగతి కూడా మరిచిపోదామన్నాను - అయినా కూడా అంతా నవ్యంగా లేదు. నా మెడ చుట్టూ నీ చేతులు వేసి కౌగలించుకుంటే గొడవే లేదుగా. కాని నువ్వలా చేయ లేదేం పార్వతీ ?"

ఎంత జాలిగా, దారితప్పిన మేకపిల్లలా వున్నాడు ! మనస్సు వెన్నలా కరిగి పోయింది పార్వతికి. అమాంతం అతన్ని గుండెల కదుముకోవాలన్న కోరిక మేరు వులా పెరిగింది. కాని తమాయించింది. పౌరుషపడింది. పార్వతి సన్నగా నవ్వింది. "మల్లెలకి థాంక్సు చెప్పానుగా. నీ సుకు మారమైన ఫీలింగ్సుకి ఎప్పుడూ విలువ యిచ్చాను: కాని నా ఫీలింగ్సు యీ మల్లె లతో, చీరలతో, నగలతో కొనుక్కోవాలని చూడడం అత్యాశకదూ ?" అడిగింది.

"అలా అనకు ప్రియా. చిన్న చిన్న బహుమతులతో స్త్రీలు ప్రసన్నులవుతా రంటాయి అన్ని పుస్తకాలూ."

"నాకు నీ బ హు మ తు లక్కరలేదు. నా వ్యక్తిత్వం గుర్తించడం కావాలి" మహా రాణిలా లేచి నిలబడింది పార్వతి.


కృష్ణమూర్తి ముఖం వేలేశాడు. అంత సింపుల్ దాబు విసిరిందేమిటి అనుకున్నాడు. కన్నార్పకుండా చూస్తున్నాడు....అంతేకాదు శక్తులు కూడదీసుకుని "నీకు ఏమిటి కావా లన్నావు ?" అని ప్రశ్నించాడు కూడా.

"నా వ్యక్తిత్వం. దాన్ని నిలుపుకొనేందు కిప్పుడేనా ప్రయత్నించాలి నేను. ఈ తరుణం కూడా చేయిజారిపోతే యిక అది శాశ్వతంగా పోగొట్టుకుంటాను. నిన్నరాత్రి నే కొన్నపుస్తకాలను విమర్శించావు. ముష్టి స్టాంపులకోసం బేరం సాగించావు....వాటిని గురించీ. నిన్ను గురించికూడా ఆలోచిస్తు న్నాను కృష్ణా. పాపం ! గోపులాంటి వాడి విగా."

జ్యోతి



# చిత్రాక్షరి



"నిన్ను హృదయంలో పెట్టి పూజించే వ్యక్తి నీ దృష్టికి ఆనడంలేదా పార్వతీ" ఎంతో యిదిగా అడిగాడు.

"నా ఆలోచనల కలాంటి రూపం తటస్థ పడలేదు....నన్ను చిన్నచూపు చూసే నా చిన్నతనం గోచరించింది. నిన్ను సంతోష పెట్టాలని ఏం చేసినా దాన్ని వ్యంగ్యంగా తప్ప యింకోలా చూడలేని నా దృష్టిదోషం నన్ను కుంగతీస్తూంది....నీకు నీ ఆలో చనేతప్ప ఎదుటివారి గొడవే అక్కరలేదు. నన్నూ, నా ఉనికినీ యు ఆర్ టేకింగ్ ఫర్ గ్రాంటెడ్. తెలుసా ? ఆ మాట తెలుగులో ఎలాగ చెప్పడం ?" ఆగింది పార్వతి.

అంత మాట పడిపోయిన పరిస్థితిలోనూ నవ్వువచ్చింది కృష్ణమూర్తికి. "వట్టి పెళ్ళాంగా....కుర్చీ, బల్లల్లాగా రోజూ భోజ నంలాగ అలవాటు పడిపోయానంటావ్ ! అంతేనా ?"

"ఆహా ? అక్షరాలా"

"పార్వతీ ! అది నిజం కాదు. కాదని నీకు తెలుసును" ఆవేశంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు కృష్ణమూర్తి. ఈ విషమ పరి స్థితిని ఎలాగైనా తేలికగా కొట్టిపారేయాలని అనుకున్నాడు. "చిన్నగా, సన్నగా వేళా కోళం చేస్తాను....అంతేగాని లోకువ ఎలా చేస్తాను నిన్ను ? చెప్పు పార్వతీ?"

"అది జోకు కాదు. హేళన. వ్యంగ్యం. చాలా సాఫీగా చెప్పింది పార్వతి. "అలాంటప్పుడు నే నేం ఆలోచిస్తానో కూడా నీకు తెలుసు. అయినా జోకు ఎంజాయి చేయడానికిద్దరు కావాలి కదూ ?" రెం డడుగులు వేసి గోడనున్న అద్దం ముందు నిలచింది పార్వతి. సన్నగా పొడుగ్గా వున్న కుడిచేతి చిటికెన వేలుతో కను పాప సరిచేసుకుంది. హఠాత్తుగా కృష్ణమూర్తి వేపు తిరిగి దగ్గరగా వచ్చింది. "నువ్వస్తమానూ అంటూ వుంటావు. నా చిన్న చిన్న అర్థంలేని భయాలతో, కోపాలతో కలిసి బ్రతకడం కష్టమని. కాని పాపం ! నువ్వు దేవుని వంకలేని సృష్టివా ? నాకూ అనిపిస్తూంది - అసలు నీలాంటి వాడితో జీవితం పంచుకునే శక్తి నా కెలా వచ్చిందా అని"

"పార్వతీ, అలా అనకు." గట్టిగానే అరిచాడు కృష్ణమూర్తి.

అయితే పార్వతికి అక్కడితో పూరుకోవడం యిష్టం లేదు. ఇంతదాగా తను చెప్పదలచుకొన్నది చెప్పే అవకాశం మళ్ళీ రాకపోవచ్చు. కృష్ణమూర్తికిక చచ్చేకోపం పెంచుతుంది. చూపుడు వేలును కబడ్దారు అన్నట్టుపట్టి "ఏదోరోజు పొద్దుట నీ పక్కలో కనబడను. ఉదయం పేపర్లో చూస్తావు ఓ పిచ్చిదెవత్తో చెరువులోనో నూతులోనో పడిందని, తెలిసిందా" అంటూ గంభీరంగా పడగ్గదికేసి నడిచింది. గుమ్మంలో ఆగి వెనక్కితిరిగి "అదెవరో నీకు సులభంగానే గుర్తు తెలుస్తుందిలే !" అంటూ లోపలికి వెళ్ళిపోయింది. ఈ పిడుగుపాటుతో జేరపడిపోయాడు కృష్ణమూర్తి. పడకగదిలో అలికిడి సన్నపడిందాకా అలాగే కూర్చుని ఆలోచించాడు. అంతుచిక్కలేదు. నల్లని వుంగరాల జుట్టు రెండు చేతులా పీక్కున్నాడు. నిస్పృహతోనే లేచి గడియారానికి కీ యిచ్చాడు. "నే పొరపడ్డాను. ఆ చిన్ని బుర్రలో పుట్టలేదు యీ కోపకారణాలు. నే నేదైనా తప్పు చేశానేమో" అంటూ యింకోదారిన ఆలోచన సాగించాడు .... అలాగే నిద్రపోయాడు కృష్ణమూర్తి !

తెల్లవారి ఏం జరగనట్టే లేచింది పార్వతి. చక్కగా కాఫీ, టిఫినూ అందించింది. ఆఫీసు బట్టలు తీసి పెట్టింది. వెళ్ళబోయే ముందు రెండోసారి కాఫీ అందిస్తూంటే యిక వుండలేక పోయాడు కృష్ణమూర్తి. "నువ్వెంత అందంగా వున్నావీపూట. నన్ను కొంచెం ప్రేమిస్తావా పార్వతీ ?" జాలిగా అడిగాడు.

దీనంగా వున్న అతని ముఖం పరిశీలించి చూసింది పార్వతి. "రాత్రి నా కో భయంకరమైన కల వచ్చింది. దానిలో నువ్వున్నావు. కసాయివాడి కత్తి చేత్తో పట్టుకుని నన్ను తరుముకు వస్తున్నావు. అప్పుడూ యిలా సన్నగా నవ్వుతూ జాలిగానే వుంది సుమా నీ ముఖం !"

ఇక ఆ తరవాత ఆఫీసులో పనెలా సాగుతుంది ? ఎలాగో కాలం గడిపాడు కృష్ణమూర్తి. మనసు మనసులో లేదు. అంతా పార్వతిదే తప్పు, అయినా యిదేం ఆడవాళ్ళు ! హేళాకోళం చేస్తే వుడుక్కుంటారు. సీరియస్‌గా మాట్లాడితే కోపగించుకుంటారు. ఇంటికి వస్తూ పేపర్లో పజిల్ పూర్తిచేశాడు. అర్థంకానిది—అంటే ఆడదీ పార్వతీ అని కసికొద్దీ నొక్కి రాశాడు కూడా.

ఇంట్లో అడుగుపెట్టగానే తన కళ్ళవద్ద దృశ్యాన్ని తనే నమ్మలేకపోయాడు. గాలిలో కదలాడుతున్న మేఘంలాగా నిలచి సన్నగా మెరుపులా చిరునవ్వు నవ్వుతూంది పార్వతి. "త్వరగా బట్టలు మార్చుకురా. మిరపకాయ బజ్జీలు చేశాను" అంటూ వంటింటిలోకి నడిచింది. ఆమె వెనకనే వంటింట్లోకి వస్తూ "ఏమిటోయ్ కథ అడ్డం తిరిగిందా ?....ఈ విందంతా దేనికి" అడక్కూడదనుకుంటూనే అడిగాడు.

"రామ రామ ! విందా ! నీకు నిండైన భోజనం సదుపాయాలు సమకూర్చకపోతే నా విధి నిర్వర్తించనట్టు. ఈ విషయాలలో లోటు రానివ్వడం యింటి యజమానిగా నీ వ్యక్తిత్వాన్ని కించపరచడం కదూ ?" నవ్వింది పార్వతి.

"ఓ....వ్యక్తిత్వం ! స్టేటస్ ! దాష్" మూలిగాడు కృష్ణమూర్తి.

"మధ్యాహ్నం మహిళామండలిలో ఒక టాక్ విన్నాను. చాలా బాగుంది. ఇంట్లో స్త్రీ స్థానం. మొత్తంమీద ప్రపంచ విషయాలన్నిటిలోనూ స్త్రీల ప్రతిపత్తిని గురించి. గమ్మత్తుగా వుంది సుమా" మాట్లాడే దోరణిలో సాగించింది పార్వతి. "ఓహ !" నిట్టూర్చాడు కృష్ణమూర్తి. "అవన్నీ చాలా ప్రమాదమైన విషయాలే. వినీ విననట్టు వినాలి వాటిని. ఒంట పట్టించు కోకూడదు" అన్నాడు.

"నాకు చాలా నచ్చింది."

"ఆ కార్యక్రమం మొత్తంమీద మగాడి గొంతుక వినిపించిందా ?"

"లేదు" ముక్తసరిగా సమాధానం చెప్పింది.

"చూశావా మరి నే చెప్పలే. అంతా ఆడ గోల."

"అదిగో అదే వద్దన్నాను. నువ్వు ఒక్కముక్క వినలేదు. అప్పుడే.... దాని విలువనంతా స్టఫ్ అంటూ వూది పారేస్తున్నావు"

కృష్ణమూర్తి వాతావరణం మార్పుగ్రహించాడు. తను తప్పుధోరణి తొక్కాననీ గ్రహించాడు. "సారీ పార్వతీ. అలా నే అనడం తప్పనుకో !"

"నువ్వు తప్పు ఒప్పుకోవడం సంతోషంగావుంది కృష్ణా ! పెరటి తలుపులు జేరవేసి వస్తాను. కొంచెం డిస్కస్ చేద్దాం" అంటూ లోపలికి వెళ్ళింది. వెడుతూ "నేను చాలా సీరియస్‌గా చెప్తున్నాను. వ్యక్తిత్వం కావాలని అనుకోవడంలో తప్పు లేదుగా.... దానికోసం కావలిస్తే దీర్ఘకాలం పోరాటం సాగిస్తాను కూడా."

తన వ్యక్తిత్వం దిగజారుతూందని తోచినప్పుడు మగవాడేం చేస్తాడు - శుభ్రంగా క్రాపు చేయించుకుంటాడు. మంచి సూట్లు కడతాడు. అద్దంలా మెరిసేలాంటి బూట్లు తొడుగుతాడు. కొత్త ఫ్రేము వేస్తాడు కళ్ళజోడుకి....

పల్చటి నీలంచీరలో దూది పింజెల్లాంటి మేఘశకలాలలో చంద్రునిలా వుంది పార్వతి. చక్కగా తలంటిన జుట్టు గమ్మత్తుగా మెరుస్తూంది. కోపంతో బిగిసిన నుదుటిమీద ఆడుకుంటున్నాయి ముంగురులు. పెద్దకళ్ళు కాటుకతో యింకా అందంగా కనిపిస్తున్నాయి. నిండైన పెదవులు ఎదుటివాడి నిగ్రహాన్ని పరీక్షకు పెడుతున్నాయి. వీటిఫలితం కలిసి బ్రహ్మాండ[illegible]ంది. స్త్రీ తన ఆయుధాలన్నీ సమీకరించి యుద్ధరంగానికి సంసిద్ధురాలైనట్టు—ఈ ఆకర్షణలన్నీ —

[illegible]

"అది జోకు కాదు. హేళన. వ్యంగ్యం. చాలా సాఫీగా చెప్పింది పార్వతి. "అలాంటప్పుడు నే నేం ఆలోచిస్తానో కూడా నీకు తెలుసు. అయినా జోకు ఎంజాయి చేయడానికిద్దరు కావాలి కదూ ?" రెం డడుగులు వేసి గోడనున్న అ ద్దం ముందు నిలచింది పార్వతి. సన్నగా పొడుగ్గా వున్న కుడిచేతి చిటికెన వేలుతో కను పాప సరిచేసుకుంది. హఠాత్తుగా కృష్ణమూర్తి వేపు తిరిగి దగ్గరగా వచ్చింది. "నువ్వస్తమానూ అంటూ వుంటావు. నా చిన్న చిన్న అర్థంలేని భయాలతో, కోపాలతో కలిసి బ్రతకడం కష్టమని. కాని పాపం ! నువ్వు దేవుని వంకలేని సృష్టివా ? నాకూ అనిపిస్తూంది - అసలు నీలాంటి వాడితో జీవితం పంచుకునే శక్తి నా కెలా వచ్చిందా అని"

"పార్వతీ, అలా అనకు." గట్టిగానే అరిచాడు కృష్ణమూర్తి.

అయితే పార్వతికి అక్కడితో పూరుకోవడం యిష్టం లేదు. ఇంతదాగా తను చెప్పదలచుకొన్నది చెప్పే అవకాశం మళ్ళీ రాకపోవచ్చు. కృష్ణమూర్తికిక చచ్చేకోపం పెంచుతుంది. చూపుడు వేలును కబడ్డారు అన్నట్టుపట్టి "ఏదోరోజు పొద్దుట నీ పక్కలో కనబడను. ఉదయం పేపర్లో చూస్తావు ఓ పిచ్చిదెవత్తో చెరువులోనో నూతులోనో పడిందని, తెలిసిందా" అంటూ గంభీరంగా పడగ్గదికేసి నడిచింది. గుమ్మంలో ఆగి వెనక్కితిరిగి "అదెవరో నీకు సులభంగానే గుర్తు తెలుస్తుందిలే !" అంటూ లోపలికి వెళ్ళిపోయింది. ఈ పిడుగుపాటుతో జేవపడిపోయాడు కృష్ణమూర్తి. పడకగదిలో అలికిడి సన్నపడిందాకా అలాగే కూర్చుని ఆలోచించాడు. అంతుచిక్కలేదు. నల్లని వుంగరాల జుట్టు రెండు చేతులా పీక్కున్నాడు. నిస్పృహతోనే లేచి గడియారానికి కీ యిచ్చాడు. "నే పొరపడ్డాను. ఆ చిన్ని బుర్రలో పుట్టలేదు యీ కోపకారణాలు. నే నేదైనా తప్పు చేశానేమో" అంటూ యింకోదారిన ఆలోచన సాగించాడు .... అలాగే నిద్రపోయాడు కృష్ణమూర్తి !

తెల్లవారి ఏం జరగనట్టే లేచింది పార్వతి. చక్కగా కాఫీ, టిఫినూ అందించింది. ఆఫీసు బట్టలు తీసి పెట్టింది. వెళ్ళబోయే ముందు రెండోసారి కాఫీ అందిస్తూంటే యిక వుండలేక పోయాడు కృష్ణమూర్తి. "నువ్వెంత అందంగా వున్నావీపూట. నన్ను కొంచెం ప్రేమిస్తావా పార్వతీ ?" జాలిగా అడిగాడు.

దీనంగా వున్న అతని ముఖం పరిశీలించి చూసింది పార్వతి. "రాత్రి నాకో భయంకరమైన కల వచ్చింది. దానిలో నువ్వున్నావు. కసాయివాడి కత్తి చేత్తో పట్టుకుని నన్ను తరుముకు వస్తున్నావు. అప్పుడూ యిలా సన్నగా నవ్వుతూ జాలిగానే వుంది సుమా నీ ముఖం !"

ఇక ఆ తరవాత ఆఫీసులో పనెలా సాగుతుంది ? ఎలాగో కాలం గడిపాడు కృష్ణమూర్తి. మనసు మనసులో లేదు. అంతా పార్వతిదే తప్పు. అయినా యిదేం ఆడవాళ్ళు ! హేళాకోళం చేస్తే వుడుక్కుంటారు. సీరియస్‌గా మాట్లాడితే కోపగించుకుంటారు. ఇంటికి వస్తూ పేపర్లో పజిల్ పూర్తిచేశాడు. అర్థంకానిది—అంటే ఆడదీ పార్వతీ అని కసికొద్దీ నొక్కి రాశాడు కూడా.

ఇంట్లో అడుగుపెట్టగానే తన కళ్ళవద్ద దృశ్యాన్ని తనే నమ్మలేకపోయాడు. గాలిలో కదలాడుతున్న మేఘంలాగా నిలచి సన్నగా మెరుపులా చిరునవ్వు నవ్వుతూంది పార్వతి. "త్వరగా బట్టలు మార్చుకురా. మిరపకాయ బజ్జీలు చేశాను" అంటూ వంటింటిలోకి నడిచింది. ఆమె వెనకనే వంటింట్లోకి వస్తూ "ఏమిటోయ్ కథ అడ్డం తిరిగిందా ?.... ఈ విందంతా దేనికి" అడక్కూడదనుకుంటూనే అడిగాడు.

"రామ రామ ! విందా ! నీకు నిండైన భోజనం సమపాయాలు సమకూర్చకపోతే నా విధి నిర్వర్తించనట్టు. ఈ విషయాలలో లోటు రానివ్వడం యింటి యజమానిగా నీ వ్యక్తిత్వాన్ని కించపరచడం కదూ ?" నవ్వింది పార్వతి.

"ఓ....వ్యక్తిత్వం ! స్టేటస్ ! దాష్" మూలిగాడు కృష్ణమూర్తి.

"మధ్యాహ్నం మహిళామండలిలో ఒక టాక్ విన్నాను. చాలా బాగుంది. ఇంట్లో స్త్రీ స్థానం. మొత్తంమీద ప్రపంచ విషయాలన్నిటిలోనూ స్త్రీల ప్రతిపత్తిని గురించి. గమ్మత్తుగా వుంది సుమా" మాట్లాడే దోరణిలో సాగించింది పార్వతి. "ఓహ !" నిట్టూర్చాడు కృష్ణమూర్తి. "అవన్నీ చాలా ప్రమాదమైన విషయాలే. విని విననట్టు వినాలి వాటిని. ఒంట పట్టించు కోకూడదు" అన్నాడు.

"నాకు చాలా నచ్చింది."

"ఆ కార్యక్రమం మొత్తంమీద మగాడి గొంతుక వినిపించిందా ?"

"లేదు" ముక్తసరిగా సమాధానం చెప్పింది.

"చూశావా మరి నే చెప్పలే. అంతా అడ గోల."

"అదిగో అదే వద్దన్నాను. నువ్వు ఒక్కముక్క వినలేదు. అప్పుడే.... దాని విలువనంతా స్టఫ్ అంటూ వూది పారేస్తున్నావు"

కృష్ణమూర్తి వాతావరణం మార్పుగ్రహించాడు. తను తప్పుధోరణి తొక్కాననీ గ్రహించాడు, "సారీ పార్వతీ. అలా నే అనడం తప్పనుకో !"

"నువ్వు తప్పు ఒప్పుకోవడం సంతోషంగావుంది కృష్ణా ! పెరటి తలుపులు జేరవేసి వస్తాను. కొంచెం డిస్కస్ చేద్దాం" అంటూ లోపలికి వెళ్ళింది. వెనుతూ "నేను చాలా సీరియస్‌గా చెప్తున్నాను. వ్యక్తిత్వం కావాలని అనుకోవడంలో తప్పు లేదుగా.... దానికోసం కావలిస్తే దీర్ఘకాలం పోరాటం సాగిస్తాను కూడా."

తన వ్యక్తిత్వం దిగజారుతూందని తోచినప్పుడు మగవాడేం చేస్తాడు - శుభ్రంగా క్రాపు చేయించుకుంటాడు. మంచి సూట్లు కడతాడు. అద్దంలా మెరిసేలాంటి బూట్లు తొడుగుతాడు. కొత్త ఫ్రేము వేస్తాడు కళ్ళజోడుకి...

పల్చటి నీలంచీరలో దూది పింజెల్లాంటి మేఘసముదాయంలా వుంది పార్వతి. చక్కగా తలంటిన జుట్టు గమ్మత్తుగా మెరుస్తూంది. కోపంతో బిగిసిన నుదుటిమీద ఆడుకుంటున్నాయి ముంగురులు. పెద్దకళ్ళు కాటుకతో యింకా అందంగా కనిపిస్తున్నాయి. నిండైన పెదవులు ఎదుటివాడి నిగ్రహాన్ని పరీక్షకు పెడుతున్నాయి. వీటిఫలితం కలిసి బ్రహ్మాండ[illegible]ంది. స్త్రీ తన ఆయుధాలన్నీ సమీకరించి యుద్ధరంగానికి సంసిద్ధురాలైనట్టు—ఈ ఆకర్షణ అన్నీ —

[illegible]

కృష్ణమూర్తిని భయపెట్టాయి. ఇంత అందమైనదా తన భార్య అని తొలిసారిగా చూసుకున్నాడు. తిరిగి వచ్చిన పార్వతి అలవోకగా గడపకానుకుని నిలబడింది. రెండంగల్లో ఆమె ముందు వాలాడు కృష్ణమూర్తి. "ఓయ్. ఈ దీనుణ్ణిలా కాలిస్తే ఎలాగ చెప్పు....ఎంత బావున్నావ్" అంటూ ఆమె చేతులు తన చేతుల్లోకి తీసుకున్నాడు.

"చాలా సంతోషం. సరేకాని ఆ టాక్ విన్నాక కొన్ని సూచనలు నోట్ చేశాను.... వింటావా ? ఒకటి : ప్రోత్సాహం. అంతే కాని నిర్ణయం చేయకూడదు. రెండు : ఇద్దరూ కలిసి నిర్ణయాలు చేయాలి. మూడు : ఉహూఁ, అహాఁ లతో బాధ్యత నెట్టివేయకూడదు. నాల్గు ; నా తెలివి తేటలు గుర్తించాలి. ఐదు : సమానత్వం గాని, బానిసత్వం కాదు. నన్ను తక్కువగా చూడకూడదు. వింటున్నావా ?" అన్నీ విన్నాక మూర్ఛ వచ్చినంత పనైంది కృష్ణమూర్తికి. పార్వతి ఇంత తీక్షణంగా వాటిని గురించి సతమతమైపోతూందని తెలుసుకోలేదు. సరికదా వూహించను కూడా లేదు. "అయితే వాటి విషయంలో ఏం చెయ్యమంటావు ?" అడిగాడు.

"ఆలోచించమంటున్నాను. నువ్వు ఐహూ దుర్మార్గంగా వున్నావని కాదు నా వుద్దేశం. మనం హాయిగా లేమనీ కాదు.... కాని యిలాంటి విషయాలు తేల్చుకొనే సమయం ప్రతి దంపతులకీ ఎప్పుడో ఒకప్పుడు వస్తుంది - అప్పుడే ఆ పెళ్ళి నిలిచేది.

"ఇదంతా వింటూంటే, నేనేదో భూత ప్రేతాముల వారసుణ్ణిలా తోస్తుంది నాకు" నిరాశతో ఒంటిన గొంతుతో అన్నాడు కృష్ణమూర్తి.

"నీ తల బద్దలు కొట్టినట్టు అలా నీరసపడిపోతా వేం ? అసలలా అనుకోనక్కర లేదు. నా ఉద్దేశం నీకు తెలుసు. నే నిలా ప్రవర్తించడం కొత్తగా వుంది నీకు—అలవాటు లేక. మగవాళ్ళెందు కిలాంటి విషయాలసలు చర్చకే రానివ్వరో యిప్పుడే అర్థం అవుతూంది నాకు"

"అది కాదు పార్వతీ: నేను"....అతని వాక్యం మధ్యలోనే కత్తిరించింది పార్వతి.

"నే నింకా మాట్లాడ్డం పూర్తి కాలేదోయ్ బావా, అలా కల్లు తాగిన కోతిలా గెంతుతావెందుకు ? నా మాటలు వినడం. వాటికి సరిగా బదులు చెప్పటం అలవాటు చేసుకో. యిలా తప్పించుకునే కంటే" అంది.

అటూ యిటూ తిరుగుతున్న వాడల్లా నిలబడ్డాడు కృష్ణమూర్తి. "అబ్బబ్బా ! పార్వతీ నువ్విలా వుంటే నాకేం బాగా లేదు. నువ్వు ఏమీ తెలియని దానిలాగా. శుద్ధ ఆడదానిలాగా వుంటేనే బాగుంది"

"నే కొనుక్కొన్న పుస్తకాలూ, నే తీసుకున్న స్టాంపులూ యీ సంఘటనలకు ముందరనా నీ ఉద్దేశ్యం ? "రెచ్చకొట్టింది పార్వతి...." నీ ప్రతి మాటా చట్టంగా గుర్తించి నప్పుడా ?"

"ప్లీజ్ నన్నొక్కసారి కౌగలించుకోని. అన్నీ మరచి పోదాం - రా పార్వతీ" అంటూ రెండు చేతుల్లోకి పార్వతిని తీసుకున్నాడు కృష్ణమూర్తి.

"అది న్యాయం కాదు కృష్ణా ! నేను నీతో వాదిస్తున్నప్పుడు కౌగలించుకోవడం న్యాయం కాదు"

మాటలకి తడుముకుంటూ "నాలో బలహీనతని ఆధారంగా చేసుకుని లోకువ చేస్తున్నావన్న మాట" అంది.



"సరే, నువ్వే గెలిచావు. రా పోయి పడుకుందాం" చేయి పట్టుకుని పడక గదివైపు దారి తీశాడు.

పార్వతి ముఖం గమ్మత్తుగా వుంది. ఏదో తెలియని బాధ ఆవరించిం దామె కళ్ళల్లో.

"చూడు కృష్ణా ! నే నడిగేదేం ఎక్కువ కాదే....నా మీదేదో హక్కున్నట్టు కాకుండా నన్నెందుకు కొంచెం ప్రేమించి, కొంచెం లాలించి గెలుచుకో కూడదు ? నా వ్యక్తిత్వానికి తగిన గౌరవం ఎందుకు ఇవ్వకూడదు?" జాలిగా ధ్వనించాయి పార్వతి మాటలు.

"అది చాలా సులభం పార్వతీ ! ఇప్పుడే మొదలు పెడతాను. ఆలస్యం అమృతం విషం అన్నారుగా !" నవ్వుతూ నడుంచుట్టూ చేయి వేశాడు కృష్ణమూర్తి.

"నువ్వన్నీ తేలిగ్గా తీసుకుంటావు. అక్కడే నా కొస్తుంది" ఇక మాట్లాడనియ్యకుండా తన కౌగిట బిగించాడు కృష్ణమూర్తి. "నువ్వు దీన్ని అలా తేలికగా కొట్టేపారేస్తున్నావుగా. నీ కేం తెలుసు నా బాధ" ఎంతో నేర్పుతో, ఎంతో కాంక్షతో ముద్దుపెట్టుకున్నాడు పార్వతి ఎర్రని పెదవులని.

"ఓ. నువ్వంటే నా కెంత ప్రేమ. నువ్వు వట్టి జంతువ్వి కృష్ణా" సంతోషంలో తేలిపోతూ అంది పార్వతి.

"నువ్వేం తక్కువదానివా. కాంక్షలన్నీ దాచుకుని కొసరించుకుంటావ్. ఆవేశం తెప్పిస్తావు"

ఓ క్షణం మాట్లాడలేదు పార్వతి. కృష్ణమూర్తి జుట్టులో వేళ్ళు పోనిచ్చి నిమురుతూంది. "అయితే మరి నా స్టేటస్ సంగతి" గోముగా అడిగింది.

చూపుడు వేలితో ముక్కునొక్కేస్తూ అన్నాడు కృష్ణమూర్తి. "నువ్వే గెలిచావు పార్వతీ. నేను కొత్తగా ప్రేమ పాఠాలు నేర్చుస్తాను. స్నేహం, ప్రేమ, పెళ్ళి మొదలైన వాటిమీద పుస్తకాలు తెప్పించు. ఏం పార్వతీ ఈ మొద్దబ్బాయిని కొంచెం చదివించుకో. మనిద్దరికీ పని లేనప్పుడు రాజకీయాలు చర్చించుకుందాం. ఏమంటావ్ ?"

అతని కౌగిట సర్దుకుంది పార్వతి. "ఛీ ఛీ నిజంగా మొద్దబ్బాయివే. కొంచెం కూడా రొమాంటిక్‌గా వుండలేవు వెధవ రాజకీయాలు ! వాటిగొడవెందుకు ?"

ఆమె విదలిస్తూన్న తలను తన రెండు చేతులా పట్టుకున్నాడు కృష్ణమూర్తి. నుదుటి మీద—ముక్కు చివర తేలికగా ముద్దు పెట్టుకున్నాడు. తలంటుకున్న జుట్టు చిందరవందరగా పడి కిత కితలు పెడుతూంది.

"అయితే పార్వతి తిరిగి వచ్చేసినట్టేనా ?" అడిగాడు.

"ఛీ, పిచ్చి ! ఎక్కడికెళ్ళిందేమిటి ?"

కాఫీ గ్లాసుతో ప్రత్యక్షమైన పార్వతిని ఒక చేత్తో దగ్గరగా తీసుకుంటూ "బాగా నిద్రపోయావు కదూ రాత్రి" అన్నాడు చిలిపిగా చూస్తూ.

"నాకో కలవచ్చింది." అందంగా కళ్ళు మూసుకుని జ్ఞప్తికి తెచ్చుకుంది. "ఆ కలలో ఏం జరిగిందో తెలుసా ? నేనో మహిళా మహాసభలో ఉపన్యాసం యిస్తున్నాను.... ఇంట్లో స్త్రీల ప్రతిపత్తి చట్టరీత్యా రక్షింపబడాలని తీర్మానించారు." అలవోకగా చూస్తూ ఆగింది పార్వతి.

"ఓ, అంతా కలేకదా" నిట్టూర్చాడు కృష్ణమూర్తి. తక్షణం నిటారుగా నిలబడింది పార్వతి.

"అంతే తోస్తోంది. మా మహిళాసభలో యీ విషయం చర్చించి చూస్తాం ఏదైనా కదిలించవచ్చేమో !" అంటూ కృష్ణమూర్తి తల నిమిరింది.

హతోస్మి ! అనుకుని అందాకా పార్వతిని దగ్గరకి తీసుకున్నాడు కృష్ణమూర్తి.

"వీరికి మగవాళ్ళు ! ఎందుకో అంత భయం" అంటూ అతనిమెడ క్రింద పెదవుల నాన్చింది పార్వతి. ●